

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 205 ఆదివారం 26 జులై 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


'విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం'.. తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం

నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి

# దిగొచ్చిన కేంద్రం





## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

*నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.*

2

## 'మేం సాధించాం ఇది విద్యార్థుల విజయం'

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు

ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన

2

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి





## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోం

స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి.. పవన్ కల్యాణ్ సీరియస్

కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం

స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం

ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన

# ఆగస్టు నుంచి సంజీవని



- సద్వినియోగం చేసుకోండి: సీఎం చంద్రబాబు
- ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
- గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు

**అమరావతి**

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య - మిగతా 3లో



## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం



## వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

- ప్రజా పరీక్షల బిల్లుకు మరింత పదును
- ఇకపై పేపర్ లీకైతే 10 ఏళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా!
- ప్రశ్నా పత్రాల లీక్, పరీక్షల్లో అక్రమ పద్ధతులు, మోసాలకు పాల్పడిన వారికి ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలుశిక్ష
- సర్వీస్ ప్రొవైడర్లపై జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంపు

## జవాబుదారీతనానికి నిదర్శనం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై జగన్ స్పందన

నీట్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేశారని జగన్ వ్యాఖ్య

డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలని డిమాండ్

ఎన్డీఏ ప్రమాణాలను ఏపీలోనూ పాటించాలని సూచన

కొడుకును కాపాడుకుంటారా అంటూ సీఎంకు జగన్ ప్రశ్న



# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీ యాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు.సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది. అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక



సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం.గత చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి.చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243అ పంచాయతీలు, 243ఖీ మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది.ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు. ఈ ప్రతిపాదన గనుక చట్టరూపం దాల్చి అమల్లోకి వస్తే, భవిష్యత్తులో దేశంలోని

# అమర్ రాజా చుట్టూ రాజకీయం

**గుంటూరు :** తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గిగా కారిడార్‌లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థకు చెందిన అడ్వాన్స్‌డ్ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభమవ్వడం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. నాలుగు దశాబ్దాలుగా చిత్తూరు నేలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన ఒక స్వదేశీ దిగ్గజ సంస్థ, ఏకంగా 9,500 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించే లిథియం-అయాన్ గిగాఫ్యాక్టరీ ప్రాజెక్టును పొరుగు రాష్ట్రానికి తరలించాల్సి రావడంపై ఏపీలో రాజకీయం ప్రారంభమయింది. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి జరిగిన తీరని లోటుగా అభివర్ణిస్తూ, తెలుగుదేశం పార్టీ గతాన్ని తవ్వి తీస్తూ వైఎస్సార్‌సీపీపై తీవ్రంగా విమర్శలు చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం వెనువెంటనే ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన ప్రకటన ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థపై సాగిన రాజకీయ కక్షసాధింపు చర్యలు, వేధింపుల కారణంగానే రాష్ట్రం ఒక చారిత్రక పారిశ్రామిక అవకాశాన్ని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరరాజా చైర్మన్ గల్లా జయదేవ్ కుటుంబానికి ఏపీ సమాజం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిపెట్టిందని, నాటి జగన్ రెడ్డి సర్కార్ అవలంబించిన విధ్వంసకర విధానాలే ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాలమూరు రంగానికి వెళ్లడానికి కారణమని లోకేష్ తో పాటు టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్‌ను రాజకీయ లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలుఉన్నాయి. గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీగా ఉండటంతో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్లాంట్ల మూసివేత నోటీసులు ఇవ్వడం, విద్యుత్ , నీటి సరఫరాను అడ్డుకోవడం, కేటాయించిన 253 ఎకరాల పారిశ్రామిక భూములను రద్దు చేసేందుకు ప్రయత్నించడం



వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. ఈ తీవ్ర ఒత్తిళ్లు, అనిశ్చితి వాతావరణాన్ని తట్టుకోలేకనే అమరరాజా తన భవిష్యత్ విస్తరణ అయిన లిథియం-అయాన్ ఈవీ బ్యాటరీ క్లస్టర్‌ను తెలంగాణకు తరలించాల్సి వచ్చిందని పారిశ్రామిక నిపుణులు సైతం విశ్లేషిస్తున్నారు.ఈ మొత్తం వ్యవహారంలో ఒకరి నష్టం మరొకరికి లాభంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ యువతకు రావాల్సిన వేలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి దక్కాల్సిన కోట్ల రూపాయల పన్ను ఆదాయం నేడు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం సమకూర్చిన అనుకూల వాతావరణంతో దివిటిపల్లి వద్ద అమరరాజా తన ఆసియాలోనే అతిపెద్ద గిగాఫ్యాక్టరీల్లో ఒకదానిని సాకారం చేసుకుంటోంది. చిత్తూరు ప్రాంతంలో ఉపాధి ఆశలు అడుగంటిపోగా, పొరుగు రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారడంపై రాయలసీమ ప్రజల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఏపీలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని ఒక పదునైన కేస్ స్టడీగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా వ్యూహం సిద్ధం చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంబించిన కక్షసాధింపు పారిశ్రామిక విధానాలు ఎవరికీ శ్రేయస్కరం కావని, దాంతో రాష్ట్ర ప్రతిష్ట ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించడానికి జిల్లాల వారీగా ప్రచారానికి సిద్ధమవుతోంది. గతం గడిచిపోయినా.. అమరరాజా గ్రూప్ ఏపీలో చేపట్టబోయే ఏ ఇతర నూతన విస్తరణ ప్రాజెక్టులకైనా తమ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తుందని, పూర్తి సహకారాన్ని అందిస్తుందని నారా లోకేష్ పునరుద్ఘాటించారు. కేవలం ఒక్క అమరరాజాయే కాకుండా, గతంలో రాష్ట్రం నుంచి బయటకు వెళ్లిపోయిన సుజలాన్, ఫాక్స్‌కాన్ అసెంబ్లీ యూనిట్లు, ఇతర చిన్న-తరహా పరిశ్రమల నిర్వాహకులకు మళ్లీ భరోసా కల్పిస్తూ ఏపీలో పారిశ్రామిక పునరుజ్జీవనానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇది 'జగన్ మార్క్ పాలనా వైఫల్యం'పై పోరాటానికి టీడీపీకి దొరికిన బలమైన ఆయుధంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ పారిశ్రామిక రాజకీయం ఏపీలో మరింత వేడెక్కడం

# రెంటికీ చెడ్డా చెవిరెడ్డి

**తిరుపతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మినబంటుగా చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు తీవ్ర అంధకారంలో పడినట్లే కనిపిస్తోంది. పార్టీలో ఆయనకు దక్కిన ప్రాధాన్యత, హోదా మరే నాయకుడికీ లభించలేదనడంలో సందేహం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా ఒంగోలు లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించడమే కాకుండా, ఎంపీ టికెట్ ఇచ్చి మరీ బరిలోకి దించారు. కానీ, మారిన పరిస్థితులు, అంతర్గతంగా బయటపడిన సంచలన నిజాలు జగన్ మోహన్ రెడ్డికి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయని, ఫలితంగానే చెవిరెడ్డిని పార్టీ యాజమాన్యం పూర్తిగా పక్కన పెట్టేసిందనే చర్చ వైసీపీ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది.జగన్ ఆగ్రహానికి ప్రధాన కారణం లిక్కర్ స్కామ్ వ్యవహారమేనని పార్టీ వర్గాలు నమ్ముతున్నాయి. పాలనలో మద్యం విధానం రూపకల్పన, డిస్టిలరీల వ్యవహారాల్లో చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని, అయితే ఆ ప్రక్రియలో జగన్ రెడ్డికి, పార్టీకి తెలియకుండా పెద్ద ఎత్తున నిధులు మళ్లించి, తన స్వప్రయోజనాల కోసం డబ్బులు మిగుల్చుకున్నారని సిట్ లెక్కల్లో తేలింది. మద్యం కుంభకోణంలో సొంత మనుషులే తనను మోసం చేశారనే క్లారిటీ జగన్‌కు రావడంతో, చెవిరెడ్డి పట్ల ఉన్న నమ్మకం కాస్తా తీవ్ర అసంతృప్తిగా మారింది. ఆ దెబ్బతోనే ఆయనకు జగన్ దగ్గర ఎంట్రీ బంద్ అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఒకప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో నిత్యం దర్శనమిచ్చే చెవిరెడ్డి, ఇప్పుడు కనీసం జగన్ పక్కన నిలబడే అర్హతను కూడా కోల్పోయినట్లయింది. గత కొన్ని నెలలుగా జగన్ మీడియా సమావేశాల్లో కానీ, ముఖ్యమైన పార్టీ సమావేశాల్లో కానీ ఆయనెక్కడా కనిపించకపోవడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డికి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ దక్కే అవకాశాలు దాదాపు శూన్యమని పొలిటికల్ కారిడార్‌లో టాక్ నడుస్తోంది. పరిస్థితిని బట్టి చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి ఏమైనా అవకాశం కల్పిస్తారా అంటే.. అప్పటివరకు ఉండే రాజకీయ సమీకరణాలు, జగన్ ఆలోచనా విధానాన్ని బట్టి అది కూడా అనుమానాస్పదమేనని తెలుస్తోంది.సజ్జల వర్గం గనుక చెవిరెడ్డిని మరింతగా టార్గెట్ చేస్తే, ఆయన ఇక వైసీపీలో మనుగడ సాగించడం అసాధ్యమనే భావనకు పార్టీ శ్రేణులు వస్తున్నాయి. జగన్ దయ కోల్పోయిన నాయకుడికి వైసీపీలో భవిష్యత్తు లేదనేది బహిరంగ సత్యం. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నాయకుడే నమ్మకద్రోహం' చేశాడనే ముద్ర పడటంతో, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ జీవితానికి గండం తెచ్చి పెట్టింది. సజ్జల వ్యూహాలకు బలైపోతున్న చెవిరెడ్డి, వైసీపీని వీడి వేరే దారి చూసుకుంటారా లేక రాజకీయంగా మౌనం పాటిస్తూ కాలానికి వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా, వైఎస్ జగన్ సొంత గుడారంలో చెవిరెడ్డి చాప్టర్ దాదాపు ముగింపునకు

## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోం

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు.

## జవాబుదారీతనానికి నిదర్శనం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారని, ఇది ఎన్డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనానికి నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. ఇదే నైతికతను ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్ష నిర్వహణలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని కూడా జగన్ ప్రశ్నించారు. "ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ, సీఎం చంద్రబాబు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?" అని నిలదీశారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ పాటిస్తున్న ప్రమాణాలను రాష్ట్రంలో ఎందుకు విస్మరిస్తున్నారని జగన్ తన పోస్టులో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు

## ఆగస్టు నుంచి 'సంజీవని'..

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ-ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.

### సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

### ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్‌ను

సభ అనంతరం అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాను గత పాలకుల్లా పరదాలు కట్టుకుని, చెట్లు నరికించి సభలు పెట్టడం లేదని, ప్రజల మధ్యకు నేరుగా వస్తున్నానని అన్నారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని, ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

## ఆర్గానిక్ బాటలో జగన్

**ఏలూరు :** డిజిటల్ ప్రపంచంలో పెయిడ్ ట్రాఫిక్ కోసం చాలా మంది డబ్బులు కడుతూంటారు. తమ పోస్టులకు రీచ్ రావడానికి.. తాము చేసే ప్రకటనల్ని ఎక్కువ మంది చూడటానికి.. తమ వీడియోలను ఎక్కువ మంది చూడటానికి డబ్బులు కడుతూంటారు. అయితే నిజానికి అలా కట్టడం వల్ల ఎక్కువ మంది చూడరు. నెంబర్స్ మాత్రమే కనిపిస్తాయి. అంటే ప్రయోజనం కనిపిస్తుంది కానీ.. పనికి రాదు. జగన్ రెడ్డి కూడా అదే మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. పూర్తిగా పెయిన్ పాలిటిక్స్ చేస్తూ?ఆర్గానిక్ బాటను మర్చిపోయారు.రాజకీయ నాయకుడు ఏదైనా కార్యక్రమం చేస్తే ప్రజల భాగస్వామ్యం ఉండేలా చేసుకోవాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన, సహజమైన సమస్యలను పట్టుకుని బాధితుల మధ్యకు వెళ్తున్నప్పుడు వారిని కలవాలి. కానీ జగన్ రెడ్డి ఆ సమస్య పేరుతో తాను ఓ డ్రామా సృష్టించుకుని దానిలో నటించి వెళ్లిపోతారు. సమస్య ఏదైనా సరే, దాని చుట్టూ కొంతమంది నేతలతో ఒక ఆర్టిఫిషియల్ డ్రామా నడిపిస్తే చాలు రాజకీయం చేయవచ్చని జగన్ భావిస్తున్నారని, కానీ ఈ వ్యూహం ప్రజల్లో ఆయన నమ్మకాన్ని మరింత దిగజారుస్తోంది.ఇటీవల అక్వా రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారంటూ వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హడావుడి చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో అక్వా రైతుల వద్దకు వెళ్లి వారి బాధలు వినకుండా.. ఫేక్ సభ పెట్టి .. పార్టీ నేతలతో మాట్లాడి డ్రామా పాలిటిక్స్ చేశారు. ఈ పోరాటం ఏ ఒక్క అసలైన అక్వా రైతునూ కదిలించలేకపోయింది. ఇప్పుడు అదే తరహా మైండ్ గేమ్ పొగాకు రైతుల విషయంలోనూ పునరావృతమవుతోంది. అసలైన రైతులతో కనెక్ట్ కాకుండా, కేవలం కెమెరాల ముందూ, ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్టుల చుట్టూ రాజకీయాలు నడపడం వల్ల ప్రతిపక్షంగా సాధించే ప్రయోజనమేమీ లేకుండా పోతోంది.ఈ శైలి వెనుక జగన్ ఎదుర్కొంటున్న ఓ రకమైన ఆత్మన్యూనతా భావం ఉంది. డిజిటల్ ప్రపంచంలో పెయిడ్ ట్రాఫిక్ కోసం చాలా మంది డబ్బులు కడుతూంటారు. తమ పోస్టులకు రీచ్ రావడానికి.. తాము చేసే ప్రకటనల్ని ఎక్కువ మంది చూడటానికి.. తమ వీడియోలను ఎక్కువ మంది చూడటానికి డబ్బులు కడుతూంటారు. అయితే నిజానికి అలా కట్టడం వల్ల ఎక్కువ మంది చూడరు. నెంబర్స్ మాత్రమే కనిపిస్తాయి. అంటే ప్రయోజనం కనిపిస్తుంది కానీ.. పనికి రాదు. జగన్ రెడ్డి కూడా అదే మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. పూర్తిగా పెయిన్ పాలిటిక్స్ చేస్తూ?ఆర్గానిక్ బాటను మర్చిపోయారు.రాజకీయ నాయకుడు ఏదైనా కార్యక్రమం చేస్తే ప్రజల భాగస్వామ్యం ఉండేలా చేసుకోవాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన, సహజమైన సమస్యలను పట్టుకుని బాధితుల మధ్యకు వెళ్తున్నప్పుడు వారిని కలవాలి. కానీ జగన్ రెడ్డి ఆ సమస్య పేరుతో తాను ఓ డ్రామా సృష్టించుకుని దానిలో నటించి వెళ్లిపోతారు. సమస్య ఏదైనా సరే, దాని చుట్టూ కొంతమంది నేతలతో ఒక ఆర్టిఫిషియల్ డ్రామా నడిపిస్తే చాలు రాజకీయం చేయవచ్చని జగన్ భావిస్తున్నారని, కానీ ఈ వ్యూహం ప్రజల్లో ఆయన నమ్మకాన్ని మరింత దిగజారుస్తోంది.ఇటీవల అక్వా రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారంటూ వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హడావుడి చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో అక్వా రైతుల వద్దకు వెళ్లి వారి బాధలు వినకుండా.. ఫేక్ సభ పెట్టి .. పార్టీ నేతలతో మాట్లాడి డ్రామా పాలిటిక్స్ చేశారు. ఈ పోరాటం ఏ ఒక్క అసలైన అక్వా రైతునూ కదిలించలేకపోయింది. ఇప్పుడు అదే తరహా మైండ్ గేమ్ పొగాకు రైతుల విషయంలోనూ పునరావృతమవుతోంది. అసలైన రైతులతో కనెక్ట్ కాకుండా, కేవలం కెమెరాల ముందూ, ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్టుల చుట్టూ రాజకీయాలు నడపడం వల్ల ప్రతిపక్షంగా సాధించే ప్రయోజనమేమీ లేకుండా పోతోంది.ఈ శైలి వెనుక జగన్ ఎదుర్కొంటున్న ఓ రకమైన

# బిటెక్ రవి చొరవతో దశాబ్దాల నాటి తాగునీటి సమస్యకు గంటల లో శాశ్వత పరిష్కారం

### - సొంత నిధులతో బోరుబావి తవ్వకం పనులను ప్రారంభం





పులివెందుల కదిలించే వార్త జులై 25: విద్యార్థుల తాగునీటి కష్టాలపై పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మెరుపు వేగంతో స్పందించారు.సమస్యను తన దృష్టికి తీసుకెళ్లిన 24 గంటలు గడవకముందే సొంత నిధులతో బోరుబావి తవ్వకం పనులను ప్రారంభించి తన ఉదారతను చాటుకున్నారు.?సంఘటన వివరాల్లోకి వెళితే నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమానికి బీటెక్ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సమస్యలను ఆయనకు వివరించారు.ముఖ్యంగా తాగునీటి సదుపాయం లేక,వేసవి కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాఠశాల ఆవరణలో బోరుబావి తవ్వించాలని విజ్ఞప్తి చేశారు.?విద్యార్థుల కష్టాలను విన్న బీటెక్ రవి,అసలు రెండో ఆలోచన లేకుండా తన సొంత ఖర్చులతో బోరుబావి వేయించేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.ఆయన ఆదేశించిన 24 గంటల వ్యవధిలోనే శనివారం బోరు బండి పాఠశాల ప్రాంగణానికి చేరుకుని తవ్వకం పనులను ప్రారంభించింది.?దశాబ్దాల నాటి తాగునీటి సమస్యకు మరికొన్ని గంటల్లో శాశ్వత పరిష్కారం లభించనుండటంతో విద్యార్థులు,పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి,తక్షణమే స్పందించిన బీటెక్ రవికి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లపురెడ్డిపల్లి టీడీపీ నాయకులు యోగానంద రెడ్డి,కొత్తపల్లి ఈశ్వర్ రెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త జూలై 25

పులివెందుల పట్టణంలోని రాణి తోపులో శనివారం మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా చిన్నప్ప కేక్ కట్ చేసి,పలువురి శుభాకాంక్షలను స్వీకరించారు.ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపు కుంటూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పర్ణపల్లి కిషోర్‌తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, మస్తాన్ వలి, సర్వోత్తమ్ ,కార్యకర్తలు, చిన్నప్ప అభిమానులు పాల్గొన్నారు.

# డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలి

### - డీఎస్సీలో అక్రమాలు
### - మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి
### - వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు డిమాండ్




పులివెందుల అర్బన్ కదిలించే వార్త జులై 25: ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుని, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న రాష్ట్ర విద్యారంగ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి తీవ్రంగా డిమాండ్ చేశారు. శనివారం వైయస్ఆర్సీపీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఏవిధంగా నిలదీసి రాజీనామా దిశగా ఒత్తిడి తెచ్చారో,అదే రీతిలో ఆంధ్రప్రదేశ్ యువత కూడా ఐక్యంగా ముందడుగు వేసి లోకేష్‌కి తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహణలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు.వీటిపై ప్రశ్నించిన వారిపై అన్యాయంగా దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.డీఎస్సీ వ్యవహారంపై మంత్రి లోకేష్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని,ఈ మొత్తం అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ద్వారా నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా మెగా పి టీ ఎం- తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

### - పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పాత్ర కీలకం...







సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 25 ...

పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన మెగాపిటీఎం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులకు కూడా ఎంతో బాధ్యత ఉందని, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎంతోకీలకమని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు యాస్మిన్ మాట్లాడుతూ పిల్లల ఉన్నతంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఉపాధ్యాయుల పర్యవేక్షణ తోపాటు. తల్లిదండ్రుల పర్యవేక్షణ కీలక పాత్ర పోషిస్తుందని , పాఠశాలలో గురువులు విద్యార్థులకు పాఠాలు నేర్పుతారు. అయితే ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థుల హోంవర్క్ పైన పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తల్లిదండ్రులను ఉద్దేశించి తెలిపారు. పక్షి ఎగరనీకి రెండు రెక్కలు ఎంత అవసరమో విద్యార్థుల భవిష్యత్తులో నైతిక విలువలతో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల ఇద్దరి పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు 75 శాతం తగ్గితే ప్రభుత్వం నుంచి లభించే తల్లికి వందనం పథకం వర్తించదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ గా పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సుబ్బమ్మ.మిషన్ వాత్సల్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, హెల్త్ వర్కర్లు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో 'అమరావతి ఛాంపియన్షిప్' క్రీడా పోటీలు ప్రారంభం

### - క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి:
### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి






పులివెందుల కదిలించే వార్త జూలై 25

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్, క్రీడా ప్రాంగణంలో "అమరావతి ఛాంపియన్షిప్" క్రీడా పోటీలు శనివారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక వికాసానికి, క్రమశిక్షణకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం క్రీడారంగానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని, ఇలాంటి వేదికలను క్రీడాకారులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకే ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల కోచ్‌లు, క్రీడా ప్రాంగణ అధికారులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ కరుణించి కపాడవయ్య

### - భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 25

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

### - ఘనంగా ప్రారంభమైన 'ఏకాహ భజన' కార్యక్రమం
### - ప్రారంభించిన మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి




బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 25

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠంలో తొలి ఏకాదశి పర్వదిన మహోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మఠంలో ఏర్పాటు చేసిన స్వామివారి 'ఏకాహ భజన' కార్యక్రమాన్ని మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు శాస్త్రోక్తంగా ప్రారంభించారు.ఈ భజన మహోత్సవం శనివారం (జూలై 25) ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైంది. ఆదివారం (జూలై 26) ఉదయం 6:30 గంటల వరకు నిరంతరాయంగా 24 గంటల పాటు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగనుంది. అనంతరం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి చేతుల మీదుగా స్వామివారికి ప్రత్యేక నివేదన, పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనను పూర్తి చేయనున్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని వివిధ గ్రామాల భజన బృందాలు, మఠం సిబ్బందితో పాటు వైయస్సార్ జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మఠ ప్రాంగణం భక్తుల ఆధ్యాత్మిక సంకీర్తనలతో మారుమోగింది.

# డ్రైవర్ నిర్లక్ష్యంపై బాధితుడు ఫిర్యాదు

### - ప్రయాణికుడిని వదిలేసిన ఆర్టీసీ బస్సు
### - డీఎం జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలంటూ బాధితుడి విజ్ఞప్తి






వేముల కదిలించే వార్త జూలై 25 :

డ్రైవర్ అనుమతి తీసుకుని టిఫిన్‌కు వెళ్లిన ప్రయాణికుడిని వేచి చూడకుండా ఆర్టీసీ బస్సు వెళ్లిపోవడం వివాదా స్పద మైంది. వేముల మండలం పెద్దజూటూరు గ్రామానికి చెందిన ఎం. రవీంద్రారెడ్డి ఈ ఘటనపై పులివెందుల డివిజనల్ మేనేజర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం పులివెందుల--రాయచోటి--తిరుపతి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా, ఉదయం 9.30 గంటల సమయంలో పీలేరు బస్టాండ్‌లో టిఫిన్ కోసం బస్సు ఆగింది. డ్రైవర్‌కు ముందుగానే అనుమతి తీసుకుని వెళ్లిన తాను ఐదు నిమిషాల్లో తిరిగి వచ్చినప్పటికీ, తన కోసం వేచి చూడకుండా బస్సును తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రయాణికులందరూ ఎక్కారా లేదా అని కూడా నిర్ధారించకుండా బస్సు బయలుదేరిందని పేర్కొన్నారు.ఈ ఘటనతో అత్యవసర పని ఆలస్యమవడంతో పాటు అదనపు ఖర్చులు భరించాల్సి వచ్చిందని, తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ఆర్టీసీ సిబ్బంది ఇలాంటి నిర్లక్ష్యానికి పాల్పడటం సరికాదని అన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి సంబంధిత డ్రైవర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డ్రైవర్లు, కండక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డివిజనల్ మేనేజర్‌ను రవీంద్రారెడ్డి కోరారు. అధికారులు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

# వాతావరణ ఆధారిత పంటల బీమా నమోదు గడువు పెంపు

### - రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - డీకేటీ, ఇనాం భూములకూ వర్తింపు.. ఏ.ఓ ఓబులేసు వెల్లడి



వేముల కదిలించే వార్త జూలై 25 :

వాతావరణ ఆధారిత పంటల బీమా నమోదు గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 24తో ముగియాల్సిన గడువును జూలై 31 వరకు పెంచినట్లు వేముల మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.మండలంలో సాగు చేసిన వేరుశనగ, పత్తి, అరటి, బత్తాయి/చీని పంటలకు వాతావరణ బీమా వర్తిస్తుందని తెలిపారు. ఎకరాకు వేరుశనగకు రూ.562, పత్తికి రూ.2,023, బత్తాయి/చీనీకి రూ.2,782, అరటికి రూ.3,061 ప్రీమియం చెల్లించి బీమా పొందవచ్చన్నారు.ఎన్‌సీఐపీ (ఎన్ సి ఐ పి) పోర్టల్‌లో ఆన్‌లైన్ పట్టా భూములతో పాటు డీకేటీ,ఇనాం భూములకు కూడా బీమా నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. పంట రుణం తీసుకోని రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, స్వీయ ధృవీకరణ పత్రంతో మీ సేవ లేదా కామన్ సర్వీస్ సెంటర్లలో నమోదు చేసుకోవచ్చని వివరించారు.పంట రుణాలు పొందిన రైతులు సంబంధిత బ్యాంకులను సంప్రదించి బీమా నమోదు పూర్తయిందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత నమోదు అవకాశం ఉండదని, అందువల్ల జూలై 31లోపు ప్రతి అర్హ రైతు వాతావరణ బీమాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఓబులేసు పిలుపునిచ్చారు.

# బాబు శ్యాం ప్రసాద్ కు అండగా నిలిచేందుకు చేయి చేయి కలుపుదాం

**- శ్యాంసుందర్ కు కొత్త జీవితాన్ని ఇద్దాం**
**- ఒక ఇంజక్షన్ ఖర్చు 17 కోట్లు**
**- రేపు జరిగే ర్యాలీని విజయవంతం చేద్దాం**




పులివెందుల కదిలించే వార్త జులై 25 బాబు శ్యాంసుందర్ కు వచ్చిన వ్యాధి ఎస్,ఎం,ఎ టైప్ 1 వ్యాధితో బాధపడుతున్న బాబు శ్యాంసుందర్ ను కాపాడేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలిపి తోచిన కాడికి సాయం చేద్దామని తపస్య జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ చంద్ర ప్రసాద్ రెడ్డి, పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం పులివెందుల పట్టణంలోని తపస్య జూనియర్ కాలేజ్ నుండి పూలంగల సర్కిల్ వరకు, పూల ఆంగళ్ల సర్కిల్ నుండి పడగొట్టిన ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీలో బాబు శ్యాం ప్రసాద్ కు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు తోషినంత సహాయం చేయాలన్నారు. శ్యాంసుందర్ కు వచ్చిన వ్యాధికి ఇంజక్షన్ ఖర్చు 17 కోట్ల రూపాయలు అవుతుందన్నారు. శ్యాంసుందర్ ఊరు కదిరిగుంటపల్లి, పెద్దమడుగూరు మండలం, రావులచెరువు దగ్గర అనంతపురం జిల్లా వాసి అన్నారు. వారి తల్లిదండ్రులు పేదవారు కావడంతో మన వంతు సహాయ సహకారాల కింద మనకు తోసినంత సాయాన్ని అందిస్తామన్నారు. ఏదైనా చేయి చేయి కలిపితేనే ఎంతటి కష్టాన్నైనా సులువుగా సాధించవచ్చు అన్నారు. సోమవారం జరిగే ర్యాలీలో పులివెందుల పట్టణంలోని యూట్యూబర్లు, స్వచ్ఛంద సంస్థ వారు, పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి

**- ఫ్రెషర్స్ డే వేడుకల్లో తహసీల్దార్ శివశంకర్ రెడ్డి**





వేంపల్లె(కదిలించే వార్త)జులై 25:
విద్యార్థులు లక్ష్య సాధన దిశగా అడుగులు వేసి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని, దానికి అనుగుణంగా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని చదువుల్లో రాణించాలని వేంపల్లె తహసీల్దార్ శివశంకర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని విద్యార్థినులకు పలు దిశా నిర్దేశాలు చేశారు. స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమన్నారు. ఈ సందర్భంగా వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థాయికి చేర్చే మార్గమని వెల్లడించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ గుర్తింపు సాధించాలని, ఉన్నత చదువులతో తమ కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయ భారతి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.

**- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు.**
**- పురాణ ఇతిహాసాలు సమాజానికి దిక్సూచికలు.**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**





వేంపల్లె(కదిలించే వార్త)జులై 25:
శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం ఎన్నో శిఖరాలను అధిరోహించినప్పటికీ, మానవుడు మాత్రం జాతి, మతం, కులం, భాష, ప్రాంతీయత, స్వార్థం అనే అడ్డుగోడల మధ్య అశాంతితో జీవిస్తున్నాడని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భాగవత సప్తాహం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతిని ప్రసాదించి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని అన్నారు. పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో వేంపల్లె మండలం బక్కన్నగారిపల్లెలోని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో జులై 19 నుంచి 25 వరకు నిర్వహించిన వారం రోజుల భాగవత పఠన శ్రవణ యజ్ఞం ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు, పురాణ ఇతిహాసాలు సమాజానికి దిక్సూచికలు అని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ఆదర్శ జీవన విధానాన్ని, వ్యాసమహర్షి రచించిన మహాభారతం ధర్మం, నీతి, ధర్మార్థ కామ మోక్షాల తత్వాన్ని బోధిస్తే, శ్రీమద్భాగవతం మానవునికి మోక్ష మార్గాన్ని చూపించే మహాగ్రంథమని వివరించారు. వ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన భాగవతాన్ని బమ్మెర పోతనామాత్యుడు తెలుగులో ఆంధ్రీకరించడం తెలుగు సాహిత్యానికి దక్కిన అపూర్వ సంపద అని కొనియాడారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు, గజేంద్రుడు, కుచేలుడు వంటి మహాభక్తుల జీవిత గాథలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కలియుగ ఆరంభంలో గంగానదీ తీరాన శుక మహర్షి సన్నిధిలో పరీక్షిత్తు మహారాజు నిర్వహించిన భాగవత సప్తాహం ద్వారా మోక్షప్రాప్తి పొందిన విషయాన్ని పురాణాలు తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. శ్రీమద్భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో పఠించినా, శ్రవణం చేసినా మోక్షప్రాప్తి కలుగుతుందనే విశ్వాసం శాశ్వతమైందని అన్నారు. బక్కన్నగారిపల్లెలో పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ మహోన్నత ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో భాగవత భక్త సమాజం అధ్యక్షుడు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, సలహాదారు నారాయణరెడ్డి, కార్యదర్శి రంగనాథం, సమన్వయకర్త గంగిరెడ్డి, అర్చకులు రామసుబ్బారెడ్డి, మీడియా ఇన్‌చార్జి బాలకృష్ణారెడ్డి, ముఖ్య అతిథి వెంకట శేషయ్య, మాజీ సర్పంచ్ మల్లయ్య, బయన్న, కొండయ్య, భాగవతులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి వేళ శ్రీ వృషభాచలేశ్వర స్వామికి 108 కలశాలతో మహాభిషేకం

**- లోకకళ్యాణం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు -- భారీగా తరలివచ్చిన భక్తులు**





వేంపల్లె(కదిలించే వార్త)జులై 25:
తొలి ఏకాదశి సందర్భంగా వేంపల్లె లోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో అష్టోత్తర శత కలశాభిషేక మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు లోకకళ్యాణం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు, శాంతి హోమాలు నిర్వహించారు. వేంపల్లి నాలుగు రోడ్ల కూడలిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటల నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనం, అష్టోత్తర శత కలశ ఆరాధన, ప్రధాన కుంభారాధన, శాంతి హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం విశేష ద్రవ్యాలతో నింపిన 108 కలశాలతో శ్రీ వృషభాచలేశ్వర స్వామికి మహాభిషేకం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, దర్శన సౌకర్యాలు కల్పించడంతో పాటు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), వేంపల్లి మండల ఇన్‌చార్జి అజ్జుగట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ పీవీ వెంకటరమణ, ధర్మకర్తల మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి కే. సుభాష్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో వేంపల్లి ఎస్సై తిరుపాల్ నాయక్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జ్యోతి, రాజమ్మ, సునీల్, రామయ్య, వరాలు, పట్టణ ప్రముఖులు, పత్రికా విలేకరులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అందులకు అన్నదానం



పులివెందుల కదిలించే వార్త జులై 25 పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ వీర నారాయణ స్వామి అందుల ఆశ్రమంలో సింహాద్రిపురం మండలం వైకాపా అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేవి రెడ్డి శ్రీవాణి ల కుమారుడు సాయి ప్రణవ్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని శుక్రవారం అందులో ఆశ్రమంలో అందులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందులో ఆశ్రమంలో అందులో మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం సాయి ప్రణవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందుగా అందులో మధ్య జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేసి, అనంతరం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఆశ్రమం నిర్వాహకులు రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా హర్షనీయం తులసి రెడ్డి.



వేంపల్లె (కదిలించే వార్త)జులై 25:
నీట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో ఎట్టకేలకు,ఆలస్యంగా నైనా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, ఆయన రాజీనామాను ప్రధానమంత్రి వెంటనే ఆమోదించడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఎప్పుడో చేసి ఉండాల్సిందని,కనీసం ఇప్పటికైనా రాజీనామా సమర్పించడం హర్షనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వానికి సూచించారు.

# వేంపల్లెలో తొలి ఏకాదశి వేడుకలు


**- వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం**



వేంపల్లె(కదిలించే వార్త) జూలై 25:
తొలి ఏకాదశి సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వాసవి మాతకు విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులందరి సంక్షేమం, లోకక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకులు మిట్టా ప్రవీణ్ కుమార్, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్స్‌ప్రెస్ రహదారి పనులతో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**- వేంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అంతరాయం**



వేంపల్లె (కదిలించే వార్త)జూలై 25:
బెంగళూరు--విజయవాడ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా రహదారికి అడ్డంగా ఉన్న పాత 132 కేవీ విద్యుత్ టవర్లను తొలగించి, వాటి స్థానంలో కొత్త టవర్లను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ నెల 27వ తేదీ (సోమవారం) ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 132 కేవీ యర్రగుంట్ల--పులివెందుల--వేంపల్లి విద్యుత్ లైన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వేంపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఉప కార్యనిర్వాహక అధికారి ఎం. రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా వేంపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని వేంపల్లి టౌన్, వేంపల్లి రూరల్ సెక్షన్లతో పాటు రాజారెడ్డి నగర్, చింతరాయిపల్లి, గిడ్డంగివారిపల్లి, వెలమవారిపల్లి, తాళ్లపల్లి, అలిరెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, రామిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని పేర్కొన్నారు. అయితే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు, అలాగే సాయంత్రం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా అందించనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ అంతరాయం కారణంగా వినియోగదారులు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఉప కార్యనిర్వాహక అధికారి ఎం. రఘు విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యకరమైన పదార్థాలను విక్రయించకుంటే కఠినచర్యలు.

**- హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్.**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 జూలై
తిరుపతి నగరంలో ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ హెచ్చరించారు. శనివారం తిరుపతి నగరంలోని వివిధ ప్రదేశాలలో గల క్విక్ కామర్స్, డార్క్ స్టోర్స్ తదితరాల్లో ప్రజావినియోగానికి సరఫరా చేయు ఆహార పదార్థాల నిలువచేయు స్టోర్లను వెటర్నరీ ఆఫీసర్, తదితరులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నందున వైకుంఠపురం రోడ్డులోని బ్లింక్ ఇట్, కరకంబాడి రోడ్డు భూపాల్ హౌసింగ్ కాలనీ నందుగల బ్లింక్ ఇట్, క్విక్ కామర్స్, డార్క్ స్టోర్ ను, తిరుమల బైపాస్ రోడ్డు ప్రక్కన గల ఇన్ స్టా మార్ట్, క్విక్ కామర్స్ డార్క్ స్టోర్, ఆర్. సి. రోడ్డు, అవిలాల వద్ద గల ఇన్ స్టా మార్ట్ కామర్స్ డార్క్ స్టోర్ ను మరియు ఇతర గ్రాసరీ షాపులను తనిఖీ చేశామని తెలిపారు. ఇందులో భూపాల్ హౌసింగ్ కాలనీ వద్ద గల బ్లింకిట్ కామర్స్, డార్క్ స్టోర్ పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. వైకుంఠపురం రోడ్డు నందు గల స్టోర్ అపరిశుభ్రమైన వాతావరణంలో కుళ్ళిపోయిన, చెడిపోయిన కూరగాయలు ఉండడాన్ని గుర్తించామని తెలిపారు. ఇందులో ప్రజా వినియోగానికి మంచిగా ఉన్న కూరగాయలతో పాటుగా స్టోర్ చేసి క్రాస్ కంటామినేషన్ అయ్యే విదంగా ఉన్నాయని తెలిపారు. చెత్తాచెదారంతో స్టోర్ లోపల, బయట అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. రెండు ఇంస్టా మార్ట్, కామర్స్ డార్క్ స్టోర్స్ నందు ఎక్కువ శాతం లో గడువు ముగిసిన ఆహార పదార్థాలను ప్రజల వినియోగార్థం నిలువ ఉంచి వ్యాపారం చేయడాన్ని గుర్తించామని తెలిపారు. ఇందులో అనేక రకాల గ్రాసరి, బ్రెడ్ పాకెట్స్, మిల్క్ ప్రొడక్ట్స్, వాటర్ బాటిల్స్, ఫ్రూట్ జ్యూస్, టేట్రా ప్యాకింగ్ జ్యూస్ పాకెట్స్,చేపలు మొదలైన పదార్థాలను మామూలుగా అమ్మే పదార్థాలతో కలిపి ఉంచారని, దీనివలన గడువు ముగిసిన ఆహార పదార్థాలను మంచి ఆహార పదార్థాలతో పాటుగా కలిపి నిలువ చేసి వ్యాపారం చేయడం వలన క్రాస్ కంటామినేషన్ జరిగి మంచి పదార్థాలు కూడా పాడవడానికి తద్వారా ప్రజారోగ్యానికి భంగం కలగడానికి అవకాశం ఉందని తెలిపారు. గడువు ముగిసిన పదార్థాలను తొలగించి దాదాపు 600 కిలోల సరుకును స్వాధీనం చేసుకుని స్టోర్స్ వారి ముందే నాశనం చేశామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించామని తెలిపారు. ఇకపై మంచి స్టాకును మాత్రమే నిర్ణీత గడువు లోపలలోనే ప్రజల వినియోగార్థం ఉంచాలని గడువు ముగిసిన ఆహార పదార్థాలను వెంటనే తొలగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలనుమాత్రమే అమ్మకం నకు వినియోగించాలని లేనిచో ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి నగరపాలక సంస్థ లోని చట్టముల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 1.5కోట్ల విలువైన 78ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఇద్దరు అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లుతో పాటు ముగ్గురు అరెస్టు
- ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టడం కోసం టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్.
- శేషాచలం అడవుల్లోని విలువైన ఎర్రచందనం దొంగలను కర్ణాటక, హర్యానా, వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన టాస్క్ ఫోర్స్
- అరెస్టు అయిన వారిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు
- గృహోపకరణాల రవాణా ముసుగులో ఎర్రచందనం స్మగ్లింగ్
- బొలెరో వాహనం స్వాధీనం
- ఎర్రచందనం అక్రమ రవాణా ని అరికట్టడం కోసం ముందు మరింత కఠిన చర్యలు, తప్పు చేసిన వారిని ఎవరిని ఉపేక్షించేది లేదు.
- ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించిన టాస్క్ ఫోర్స్ హెడ్ యల్. సుబ్బరాయుడు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 జూలై

తిరుపతిలో రెడ్ శాండిల్ కార్యాలయంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ శ్రీ శ్రీ.సుబ్బారాయుడు, మార్గదర్శకత్వంలో, శ్రీశ్రీ శ్రీ. శ్రీ. శ్రీనివాస్ మరియు శ్రీ జీ. కులశేఖర్ ఆధ్వర్యం లో శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం తో పాటు, ఎర్ర చందనం కేసు లలో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు అనగా 25.07.2026 వ తేదీ తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ మరియు స్టేట్ ఇంటలిజెన్స్ బృందం అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో కడప జిల్లా, అవదూత కాశినాయన మండలం లోని జ్యోతి గుడి వరికుంట వరికుంట్ల గ్రామము సమీపమున వాహనములు తనిఖీ చేస్తూ ఉండగా బోరోల మార్క్స్ వాహనము లో ఇంటి సామాన్లు తరలించే ముసుగులో ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ ఉండిన హర్యానా రాష్ట్రానికి చెందిన సన్నీ మరియు రమేశ్ అను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి నుండి సుమారు 1.5 కోట్ల రూపాయల విలువ గల ఒక బోలోరో మీఘఇఅ వాహనం తో సహా 78 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారణలో భాగంగా జ్యోతి ఫారెస్ట్ బీట్ లో పని చేస్తున్న శ్రీ.దీ.శ్రీ మల్లికార్జునుడు ఈ ఎర్ర చందనం అక్రమ రవాణా లో ప్రధాన ఎర్ర చందనం స్మగ్లర్లకు సహకరిస్తునట్లు గుర్తించి సదరు శ్రీదీ మల్లికార్జునుడు ను అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ స్మగ్లింగ్ కార్యకలాపాల ద్వారా లో బెంగళూరు, హర్యానా, కలకత్తా లోని కొంత మంది ప్రధాన సూత్రధారుల పాత్ర ని గుర్తించడం జరిగింది, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి త్వరలో వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఎర్ర చందనం దుంగలు మరియు వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసి, తద్వారా వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ని అరెస్ట్ చేయడం లో కీలక పాత్ర పోషించిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడమైనది.

అరెస్ట్ కాబడిన ముద్దాయిలు:

1. సన్నీ,వయస్సు: 28 సం., తండ్రి: నరేష్ కుమార్, మట దర్వాజా స్ట్రీట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం.
2. రమేష్, వయస్సు: 33 సం., తండ్రి మంగల్, బలాబ్ 112, గడ్డి పోస్ట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం
3. మల్లికార్జునుడు, వయసు 54 సం,, తండ్రి రాముడు, వృత్తి: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, జ్యోతి ఫారెస్ట్ బీట్ ఏరియా. తెలిపారు

# మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల శాంతియుత సత్యాగ్రహం

- ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల, యువత విజయం




తిరుపతి కదిలించే వార్త 25 జూలై

తిరుపతిలోకేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం దుర్మార్గమని దీని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళన చేస్తే వారిపై దారుణంగా పోలీసులతో లాఠీచార్జి చేయించడం అమానవీయమని కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలు ప్రశ్నాపత్రాల లీకులు, విద్యార్థులపై పోలీసుల దాడులను నిరసిస్తూ ఏఐసీసీ అలాగే పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాలతో శనివారం సాయంత్రం తిరుపతిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులు చేతపట్టుకుని శాంతియుత సత్యాగ్రహం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని విమర్శించారు. నీట్, సీబీఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకులు గమనిస్తే అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. దేశ భవిష్యత్తుకు పట్టుకొమ్మలైన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం దారుణమని తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకడుగు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. నీట్ పరీక్షలకు సిద్ధమైన లక్షలాదిమంది విద్యార్థులు ప్రశ్నాపత్రాల లీకుతో తీవ్ర మనస్థాపానికి మానసిక ఒత్తిడికి గురయ్యారన్నారు. కొందరైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారంటే విద్యార్థులు ఎంతటి తీవ్రమైన మానసిక క్షోభను అనుభవించి ఉంటారో అర్థమవుతుందన్నారు. విద్యార్థులు, యువత రాజీలేని పోరాటం ఫలితంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, యువత సాధించిన గొప్ప విజయమన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన పోరాటమే నేడు విద్యార్థులు, యువతలో చైతన్యానికి కారణమైందని చెప్పారు. బిజేపీ ప్రభుత్వం గద్దె దిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నెల్లూరు జిల్లా ఇన్చార్జి మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ నిరసనను ఆందోళన రూపంలో వ్యక్తం చేసిన వారిపై పోలీసుల చేత చావబాదించడం కేంద్రం చేసిన మరో తప్పు అన్నారు. ఈ దారుణాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ ఎంపీలు రోడ్డుపైకి వచ్చి నిలదీస్తే వారిని కూడా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. 14 సంవత్సరాలలో తొలిసారిగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, విద్యార్థుల ప్రజా పోరాటాలకు కేంద్ర ప్రభుత్వం తల వంచిందన్నారు. ఇకపై కూడా పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఏఐసీసీ కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఇన్ని తప్పులకు కారణమైన ప్రధానమంత్రి మోడీ తక్షణం బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి బిజెపి ప్రభుత్వం నెట్టేస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితులు మారాలంటే విద్యార్థుల జీవితాలు బాగుపడాలంటే ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఒక్కటే మార్గం అన్నారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పడానికి ప్రధాని మోడీ సిద్ధం కావాలన్నారు. లేని పక్షంలో ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు, ఈకార్యక్రమంలో ఏఐసిసి ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుప్రజ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముసీనా బేగం, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆమూరు కృష్ణమూర్తి, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, బిసి సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐరాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్యాండిల్ లైట్ మార్చ్, సత్యాగ్రహం విజయవంతం.

- సయ్యద్ గౌస్ పీర్




కడప, జూలై 25 కదిలించే వార్త

నీట్/సి బీఎస్ ఈ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలను ఖండిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ కడప నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కోటి రెడ్డి సర్కిల్ నుండి ఐటీఐ సర్కిల్ వరకు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించి, అనంతరం ఐటీఐ సర్కిల్ వద్ద సత్యాగ్రహం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, మహిళలు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఘౌస్ పీర్ మాట్లాడుతూ, నీట్/సీబీ ఎస్ఈ పరీక్షల్లో జరిగిన అవకతవకలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను పరిరక్షించేందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్యక్రమంలో మృతి చెందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారము మరియు పోలీసుల రూపంలో వచ్చిన దుండగులను కనిపెట్టి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేస్తూ ఈ క్యాండిల్ లైట్ మార్చ్, సత్యాగ్రహాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర కాంగ్రెస్ కమిటీ సభ్యులు, డివిజన్ ఇన్‌చార్జిలు, బూత్ స్థాయి నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ సేవాదళ్, మైనారిటీ సెల్, ఎస్ సి సెల్, కేకేసి తదితర అనుబంధ విభాగాల నాయకులు అయినా అంజన్ కుమార్, సౌదాగర్ సాదిక్, సిద్దిక్, కరిముల్లా, సర్దార్ భాష, మహబూబ్ బాషా, మురాద్, ఖాజాపీర్, షేక్ అన్వర్,నాసిర్ ఖాన్, ముతహర్,సుబ్రహ్మణ్యం, అమీదా ఖానం, జమీల్, ఆరిఫ్, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు కాగితాలకే పరిమితం... ప్రజలకు మాత్రం సూపర్ షాక్‌లు....

- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష




కడప జూలై 25 కదిలించే వార్త

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రచారాలకే పరిమితమైన ప్రభుత్వం ఇది. కడప ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఎక్కడిదాకా వచ్చిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది.

సొంత మేనిఫెస్టోనే అమలు చేయలేని ఎమ్మెల్యే రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఎన్నికల ముందు ఒక మాట... ఎన్నికల తర్వాత మరో మాట చెప్పడం కూటమి ప్రభుత్వ నైజమైంది.

ప్రచారం కోసం ప్రజల గడప తొక్కే ముందు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఇంటింటికి వెళ్లే టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలు ప్రజల ఆగ్రహానికి, ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి.

కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని ప్రతి వర్గం చర్చించుకుంటోంది.

హామీలు నెరవేర్చకుండా ప్రచారం చేయడం ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నమేనని వైఎస్సార్‌సీపీ విమర్శిస్తోంది.

ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉంటే ముందుగా ఎన్నికల హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్.

రానున్న రోజుల్లో ప్రజల తీర్పే కూటమి ప్రభుత్వ పనితీరుకు అసలు నివేదిక కానుందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బసవరాజు, మహమ్మద్ షఫీ, త్యాగరాజు, కే.బాబు, శ్రీరంజన్ రెడ్డి, నార్త్ జోన్ మండల అధ్యక్షులు బీహెచ్.ఇలియాజ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కృష్ణ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంచుపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నీట్--సీబీఎస్ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన రాజీనామాను భారత రాష్ట్రపతి తక్షణమే ఆమోదించాలి.

-- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

- నీట్ తదితర పరీక్షల పేపర్ లీక్ వ్యవహారమంతాటిపైన జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి




కడప, జూలై 25, కదిలించే వార్త

దేశవ్యాప్తంగా నీట్, సీబీఎస్ఈ పరీక్షలలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన రాజీనామాను భారత రాష్ట్రపతి ఆమోదించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కడప వన్‌టౌన్ గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన మరియు సత్యాగ్రహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పరీక్షల అక్రమాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థలో వరుసగా జరుగుతున్న వైఫల్యాలు అత్యంత ఆందోళనమని అన్నారు. దేశంలోని ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్.డి. విజయ జ్యోతి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు..పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్ కడప పులివెందుల ప్రొద్దుటూరు కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్లు బండి జకరయ్య ధ్రుప కుమార్ రెడ్డి ఇర్ఫాన్ బాషా అశోక్ కుమార్ రెడ్డి , అబ్దుల్ సత్తార్, రాహమతుల్లా ఖాన్, రామకృష్ణ, కోటపాటి లక్ష్మయ్య సిరాజుద్దీన్ హమీద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాన్ బి, జహూర్, దాసరి శ్రీనివాసులు, శామీర్ హుస్సేన్, జాబీర్ అలీ, అబీద్ ఖాన్, మామిళ్ళ బాబు, ఆసిఫ్ అలీ ఖాన్, రఫీఖ్ ఖాన్ (ఎన్ఆర్ఐ); రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, అబుతుల్లా, సుధాకర్ రెడ్డి, తిరుమల శెట్టి వేమయ్య, బద్రీనాథ్, షబానా, సంతోషమ్మ,, శీలం గంగయ్య, పాలెం హరిప్రసాద్, అన్వర్ షేక్, అబ్బాస్, మహబూబ్ బాషా, షేక్ మౌలాలి, షేక్ కలందర్, షేక్ మొహమ్మద్ గౌస్,

## నీట్ విద్యార్థుల బాధలపై టీడీపీ--జనసేన మౌనం ఎందుకు?

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్





కడప జూలై 25. కదిలించే వార్త

దేశ భవిష్యత్తు విద్యార్థులనని వారి ఆశలు, కల లు, కష్టపడి చదివి సాధించాలనే లక్ష్యాలే ఒక దేశానికి నిజమైన సంపద అలాంటిదని విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షల పారదర్శకత, న్యాయం, విశ్వసనీయతపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమ వుతు న్న సమయంలో, విద్యార్థుల తరఫున స్వరం వినిపించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతనీ జాతీయ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుద ల చేశారు. దేశవ్యాప్తంగా విద్యా ర్థుల సమస్యలపై నిరసనలు కొనసాగుతున్నాయని,వాటికి అనేక రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థ లు, ప్రముఖులు సంఘీభావం వ్యక్తం చేస్తున్నా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అధికారంలో ఉన్న టీడీపీ--జనసేన ప్రభుత్వాల వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ఈ రాష్ట్రానికి చెందిన నీట్ అభ్యర్థుల ఆవేదన వారికి వినిపించలేదా? అని నిలదీశారు. వారి మనోధైర్యాన్ని పెంచే ప్రయత్నం చేశారా? అని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం ఎందుకు చేయ లేకపోతున్నారని ఎద్దేవా చేశారు ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మంది విద్యార్థులు నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వారి భవి ష్యత్తు, వారి కుటుంబాల ఆశలు ప్రభుత్వాలకు ప్రాధాన్యం కాకపో తే మరి దేనికి ప్రాధాన్యం ఇస్తార ని ధ్వజమెత్తా రు. ప్రజాస్వా మ్యంలో అధికారంలో ఉండటం అంటే కేవలం పాలించడం కాదనిప్రజల తరఫున మాట్లాడేందుకు ప్రయత్నం చేయాలని చెప్పారు విద్యార్థులకు అన్యాయం జరిగిం దని భావించినప్పుడు ప్రశ్నించ డం కూడా ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమన్నారు. వారి న్యాయ మైన ఆందోళనలను గౌరవిం చడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఏపి ప్రభుత్వం విద్యా ర్థుల పట్ల తన వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి ఆందోళన లను సానుభూతితో వినాలని ఈ సందర్భంగా తాను విద్యార్థు లు వారి తల్లిదండ్రులు రాష్ట్ర ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నా నని చెప్పారు. ప్రశ్నించే విద్యార్థి దేశానికి శత్రువు కాదని దేశ భవిష్యత్తు అని బలవంతంగా విద్యార్థులు గొంతు నొక్కడం సరికాదన్నారు. న్యాయమైన యువతీయువకుల ఆవేదనను అర్థం చేసుకోవడమే ప్రజాస్వా మ్యని చెప్పారు.

# శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు.

.....ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం.






కమలాపురం కదిలించే వార్త జూలై 25కమలాపురం మండలంలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో శనివారం తొలి ఏకాదశి వేడుకలు ఆలయ చైర్మన్ సాయినాథ్ శర్మ సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించగా, ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ముందుగా ప్రధాన దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడం వల్ల విశేష పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సాయినాథ్ శర్మ మాట్లాడుతూ, ప్రతి నెల ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు, సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పాండురంగ స్వామి రథోత్సవం







అనంతపురం, కదిలించే వార్త, జులై 25 :

నగర శివార్లలోని తపోవనంలో గల శివశక్తి సాయి ఆలయం లో తొలి ఏకాదశి పురస్కరించుకొని రుక్మిణి సమేత పాండురంగస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం తెల్లవారుజాము నుండి సాయినాథుని మూలాలువిరాట్ కి రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కోందడరామస్వామి భజన బృందం , మాతృ మండలి బృందం శ్రీరాములు నిర్వహించిన భజన, శివమ్మ కోలాటం బృందం, చెక్కభజన కార్యక్రములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ రాములు, దేవేంద్ర, , సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ దేవాలయ కమిటీ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్దాం

**- 27 నుంచి కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించే ప్రచార కార్యక్రమం**

**- అర్బన్ టిడిపి కార్యాలయంలో సమావేశం.. హాజరైన కూటమి పార్టీల నాయకులు**





అనంతపురం, కదిలించే వార్త, జులై 25 :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని కూటమి నాయకులు నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు. ఈనెల 27వ తేదీ నుంచి చేపట్టనున్న “రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం -- ఇంటింటి ప్రచార కార్యక్రమం” నిర్వహణపై అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అలాగే, అనంతపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకత్వంలో చేపట్టిన రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రతి డివిజన్‌లో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహించి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు..

## ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..

నెల వచ్చిందంటే చాలు.. సరుకుల కోసం డీ మార్ట్ లైన్లలో నిలబడి ఆఫర్ల కోసం వెతకడం మనందరికీ అలవాటే. కానీ ఇకపై ఆ క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదని తెలుసా? డిమార్ట్ కంటే తక్కువ ధరకే, పైగా ఇంటి తలుపు తట్టి సరుకులు ఇచ్చే సరికొత్త ఆప్షన్లు మార్కెట్లోకి వచ్చేశాయి. బడ్జెట్‌లో వేల రూపాయలు ఆదా చేసే వాటి గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది.

# తల్లికి వందనంతో ప్రతి విద్యార్థి ఇంటా ఆనందం కనిపిస్తోంది

**- ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం.. పరిటాల సునీత**

**- రామగిరి మండలం కే.జీ.కుంటలో సీసీ రోడ్డును ప్రారంభించిన సునీత**

**- తల్లికి వందనం లబ్ధిదారులతో ఎమ్మెల్యే సునీత భేటి**

**- మా ఇంట్లో నలుగురు ఉన్నా అందరికీ డబ్బు పడిందన్న లబ్ధిదారులు**









రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 25 :

తల్లికి వందనం పథకం అందరికీ అందడంతో.. ప్రతి విద్యార్థి ఇంటా ఆనందం కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కే.జీ.కుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సమీపంలోని కే.జీ.కుంట రోడ్డు నుంచి అక్కమ్మ అమ్మవార్ల దేవస్థానం వరకు 20 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సి.సి రోడ్డును అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆత్మీయ భేటి నిర్వహించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు బడికి వెళ్తున్నారు.. వారికి తల్లికి వందనం పథకం అందిందా అని ఆరా తీశారు. వెంకటాపురం గ్రామానికి చెంది లక్ష్మి, సాలక్క అనే మహిళలు తమకు నలుగురు పిల్లలు చొప్పున ఉన్నారని.. వారికి ఒక్కొక్కరికి 13వేల చొప్పున 52వేల రూపాయలు అందిందన్నారు. అలాగే ముగ్గురు, ఇద్దరు పిల్లలు ఉన్న వారు సైతం తమకు 26వేలు, 39వేలు అందిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండూ కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇక సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ఈ రోజు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అందిందని విద్యార్థుల తల్లిదండ్రులు దీనిపై ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం ఇది అని ఎమ్మెల్యే సునీత అన్నారు.



# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు



వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710